GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

## జూరాల ప్రాజెక్టు వద్ద మరో బ్రిడ్జ్

**టీ మీడియా,జూన్ 28 ,ఆత్మకూరు:**



జూరాల ప్రాజెక్టు భద్రతపై అనుమానాలతో పత్రికలలో టీవీ ఛానల్ లలో ప్రాజెక్టు భద్రతపై వచ్చిన వార్తలకు స్పందించి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జూరాల కు విచ్చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన పలు గేట్లు మరమ్మత్తు జరగకపోవడం, దాని బీడింగ్ రబ్బర్లు పోవడంతో, గేట్ల దగ్గర లీకేజీలు ఉండడంతో గేట్లు పైకి ఎత్తే వైర్లు తెగిపోవడంతో ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేయడంతో జూరాల డ్యాం భద్రతపై అనుమానాలకు దారి చేసింది. హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో గద్వాల వచ్చి అక్కడ నుండి ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించి రిజర్వాయర్ ను నాలుగు టిఎంసిలు సామర్థ్యం పెంచేందుకు కృషి చేస్తానని అన్నారు అక్కడనుండి జూరాల ప్రాజెక్టుకు వచ్చి గేట్ల దగ్గర పరిస్థితిని చూసి ప్రస్తుతం బ్రిడ్జికి ముప్పేమీ లేదని, చిన్న చిన్న పనులు చేయాల్సి ఉందని, భారీ వాహనాలు ఎక్కువగా తిరుగుతున్నందున ఇబ్బంది ఉందని అదనంగా ఇంకో బ్రిడ్జి కోసం నూరుకోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. మంత్రి వెంట మత్స్య పశు వర్ధక శాఖా మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మెగా రెడ్డి,పర్నికా రెడ్డి విజయుడు, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, జెడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య, కలెక్టర్ సంతోష్ వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

సంపుటి : 7 | సంచిక : 350 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 29.06.2025 | పేజీలు : 3

# మూడు ప్రాంతాలుగా.. తెలంగాణ

## 9 లోపు అభివృద్ధి విజన్ డాక్యుమెంట్



### -సీఎం రేవంత్ రెడ్డి

**టి మీడియా,జూన్ 28,హైదరాబాద్ బ్యూరో:**తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి రాష్ట్రం సమ్మిళిత, సమగ్రాభివృద్ధి సాధించడానికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9 వ తేదీలోపు విడుదల చేయనున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరి సహకారం ఉండాలని విజ్ఞప్తి చేశారు. గచ్చిబౌలి కూడలిలో ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణను మూడు ప్రాంతాలుగా.. ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు సెమీ-అర్బన్‌గా, రీజినల్ రింగ్ రోడ్డు అవతలి భాగంలో గ్రామీణ ప్రాంతంగా విభజించి, ప్రాంతాల వారిగా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళతాం. ఓఆర్ఆర్ ఆవలివైపున




30 వేల ఎకరాల్లో ప్రపంచ శ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించాం. ఇందులో క్రీడలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, నాన్-పొల్యూటెడ్ ఫార్మా రంగాలను అభివృద్ధి పరుస్తాం. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.వాయు కాలుష్యంతో ఢిల్లీ, విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు, వర్షాలొస్తే వరదలతో చెన్నై నగరాలు అతలాకుతమవుతున్న పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకోవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో పనిచేస్తున్నాం.

నగరంలో కాలుష్యం నివారించాలన్న లక్ష్యంతోనే ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ పన్నులను పూర్తిగా రద్దు చేశాం. జంట నగరాల్లో తిరుగుతున్న 3 వేల ఆర్టీసీ బస్సులను ఓఆర్ఆర్ బయటి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో వచ్చే ఏడాది లోపు 3 వేల ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెస్తున్నాం. కాలుష్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో అనేక విధాలుగా పనిచేస్తున్నాం. నాలాలు, చెరువులు కబ్జాలు చేశారు. నీరుండాల్సిన చోట అపార్ట్‌మెంట్లు వెలువడంతో నీరు రోడ్లపైకి వస్తోంది. అందుకే నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాం. దీన్ని కొందరు రాజకీయం చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి. ఆ మధ్య కాలంలో ఎన్-కన్వెన్షన్ కూల్చివేసిన సందర్భంగా సినీనటుడు నాగార్జున గారు స్వయంగా ముందుకొచ్చి 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి చెరువును అభివృద్ధి పరచడంలో తాను సహకరిస్తామని చెప్పారు. ఎన్నో వివాదాలు సృష్టించినప్పటికీ కబ్జాలకు గురైన బతుకమ్మ కుంట 6 ఎకరాలను కాపాడగలిగాం. జంట నగరాల అభివృద్ధికి దివంగత పీజేఆర్ గారు అందించిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయి. 1.2 కోట్ల జంట నగరాల ప్రజల దాహార్తి తీరిందంటే అది పీజేఆర్ గారి నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితమే. అలాంటి పీజేఆర్ పేరును ఫ్లైఓవర్‌కు పెట్టుకోవడం ఎంతో సముచితం. తగిన స్థలం గుర్తిస్తే పీజేఆర్ గారి విగ్రహం ఏర్పాటు చేస్తాం. గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి ప్రపంచంలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 కంపెనీలు హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయి. లక్షలాది మంది యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయి. లక్షలాది మందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతోనే 2.8 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను సాధించాం. ఈ నగరాన్ని మరింత గొప్ప నగరంగా తీర్చిదిద్దాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. 2028 వరకు రాజకీయాలను పక్కన పెడుతాం. అభివృద్ధికి అందరూ సహకరించాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ గారు, ప్రజా ప్రతినిధులు అనిల్ కుమార్ యాదవ్ గారు, అరికెపూడి గాంధీ గారు, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి గారు, అద్దంకి దయాకర్ , బల్మూరు వెంకట్ గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి గారు, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ ఫ్లైఓవర్‌కు దివంగత పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసినందుకు వారి కుమార్తె విజయారెడ్డి గారితో పాటు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

---

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు

## ప్రభుత్వ వ్యూహం ఖరారు

**టి మీడియా, జూన్ 28, హైదరాబాద్ బ్యూరో:**




స్థానికసంస్థల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్న హామీ అమలుపై మార్గాలు అన్వేషిస్తోంది. 30 రోజుల్లో పంచాయతీల్లో రిజర్వేషన్లను తేల్చాలని హైకోర్టు ఆదేశించడంతో అధికారులు, న్యాయనిపుణులతో ప్రభుత్వం సమాలోచనలు చేస్తోంది. రాష్ట్రపతి నుంచి స్పందనలేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయించాలా? బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తూ జీవో ఇవ్వాలా? అని ఆలోచిస్తున్నట్లు సమాచారం. అవేమీ వీలుకాకపోతే పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు జరిపి పార్టీ పరంగా 42శాతం సీట్లు ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.30 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టం : స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొంది. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ దిశగా కులగణన చేసింది. ఆ సమాచారం ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగాలతోపాటు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించేలా అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించి గవర్నర్‌కు పంపారు. ఐతే సుప్రీంకోర్టు విధించిన 50 శాతం పరిమితి దాటుతున్నందున నిర్ణయం కోసం రాష్ట్రపతికి గవర్నర్ నివేదించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలంటే తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సి ఉంటుంది.ఏప్రిల్‌లో బిల్లు పంపినా రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటివరకు స్పందన రాలేదు. ఇదే సమయంలో పంచాయతీ ఎన్నికలను మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించింది. పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను 20 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని ప్రభుత్వమే చెప్పడంతో 30 రోజుల్లో పూర్తి చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ మేరకు స్థానికసంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై ఎలా ముందుకెళ్లాలని ప్రభుత్వం తర్జనభర్జన పడుతోంది.రిజర్వేషన్లు పెంచితే న్యాయపరంగా చిక్కులు వస్తాయన్న అభిప్రాయం! : న్యాయపరమైన చిక్కులురాకుండా రాజకీయంగా నష్టం జరగకుండా వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైకోర్టు గడువు దృష్ట్యా దిల్లీకి బృందాన్ని పంపించి కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆలోచిస్తోంది. ఒకవేళ రిజర్వేషన్లు తేలకపోయినా రాజకీయంగా ప్రయోజనాలు ఉంటాయని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. ప్రత్యేక జీవో ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వొచ్చా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నట్లు సమాచారం.ఐతే అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు పెండింగ్‌లో ఉండగా జీవోల ద్వారా రిజర్వేషన్లుపెంచితేన్యాయపరంగా చిక్కులువస్తాయన్న అభిప్రాయంవ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిరోజులు వేచి చూసి రాష్ట్రపతి నుంచి స్పందనరాకపోతే సుప్రీంకోర్టుని ఆశ్రయించాలనే కోణంలోనూ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వాల నుంచి వచ్చిన బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల్లో క్లియర్ చేయాలని ఇటీవల సుప్రీంకోర్టు పేర్కొన్నందున ఆ మేరకు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లొచ్చా అనే అంశంపై న్యాయనిపుణులతో సమాలోచనలు చేస్తోంది.ఐదారు రోజుల్లో వ్యూహం ఖరారు : ఆ ప్రయత్నాలేవి ఫలించకపోతే పాత విధానంలో బీసీలకి 23శాతం రిజర్వేషన్‌తోనే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అప్పుడు పార్టీ తరఫున బీసీలకి 42శాతం సీట్లు ఇవ్వాలని భావిస్తున్నారు. తద్వారా చట్టపరంగా అన్ని ప్రయత్నాలు చేసినా పరిస్థితులు అనుకూలించనందున ఇచ్చిన మాట ప్రకారం పార్టీపరంగా బీసీలకి 42శాతం ఇచ్చినట్లు చెప్పుకోవచ్చని ఆలోచన. ఇతర పార్టీలను రాజకీయంగా ఇరుకున పెట్టొచ్చనే వ్యూహం కనిపిస్తోంది. అన్ని అంశాలపై న్యాయనిపుణులు, ఉన్నతాధికారులు విశ్రాంత అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నేతలతో చర్చిస్తున్న ప్రభుత్వం ఐదారు రోజుల్లో వ్యూహం ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.

---

### నడికూడి-శ్రీకాళహస్తి

# రైలు మార్గం సుగమం

## దశాబ్ద కాలంగా అడ్డంకులు

**టీ మీడియా, జూన్ 28, అమరావతి బ్యూరో :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నడికూడి-శ్రీకాళహస్తి రైల్వేలైనుకు సంబంధించి ప్రకాశం జిల్లాలో భూ సమస్యలు పరిష్కారమయ్యాయి. దశాబ్ద కాలంగా ఈ రైలు మార్గం నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయి. భూసేకరణ, నిధుల సమీకరణ తదితర సమస్యలతో పనులు నత్తనడకన సాగుతూ వచ్చాయి. పూర్తిగా వెనకబడిన పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రాంతాల్లో అభివృద్ధికి చోదకంగా నిలిచే ఈ రైలు మార్గాన్ని కేంద్ర ప్రభుత్వం 'ప్రగతి' కార్యక్రమంలో చేర్చి ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రతి వంద రోజులకు సమీక్షిస్తూ వచ్చింది.జిల్లా నుంచి సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ సైతం సమీక్షలో పాల్గొని భూసేకరణపై చేపడుతున్న చర్యలపై ఎప్పటికప్పుడు నివేదిస్తూ వచ్చారు. జిల్లాలోని కనిగిరి, పొదిలి, దర్శి, పామూరు, కురిచేడు పరిధిలో భూముల సమీకరణపై పలు అడ్డంకులు ఎదురయ్యాయి. భూ యజమానులకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడం, దశాబ్దాల కిందట



చనిపోయినవారి పేరిట భూములుండడంతో వారి వారసుల వివరాలు అందకపోవడం వంటివి పరిహారం పంపిణీలో సమస్యగా మారాయి.కొన్నిచోట్ల కోర్టు కేసులు నడిచాయి. దీంతో రెవెన్యూశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూ సమస్యలను పరిష్కరించారు. పరిహారం పంపిణీలో ఇబ్బందులు తొలగించి భూ సమీకరణ ప్రక్రియను పూర్తి చేశారు. మొత్తం మీద జిల్లాలో రైల్వేలైను నిర్మాణానికి మార్గం సుగమమైంది.

---



# వణికిపోతున్న హిమాచల్..

## భారీ వర్షాలకు 31 మంది మృతి..

**టీ మీడియా,జూన్ 28,ఢిల్లీ బ్యూరో:**

వరుణుడు అలిగాడనుకున్నాడు. రుతుపవనాలు ప్రవేశించినా అలకపాన్పు దిగలేదని ఆందోళనపడ్డారు. కానీ తెలుగు స్టేట్స్‌లో మిస్టర్ వరుణ్ ఎంట్రీ లేట్ అయిందిగానీ.. ఉత్తరాది రాష్ట్రాల్లో ఇప్పటికే కుమ్మేస్తున్నాడు. సీజన్ స్టార్టింగ్ నుంచే కొన్నిచోట్ల విశ్వరూపం చూపిస్తున్నాడు. మొన్నటిదాకా అనావృష్టి ఇప్పుడు అతివృష్టి. కుండపోత వానలతో విలవిల్లాడుతోంది ఉత్తర భారతం.ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు సాధారణ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ సెంటర్ విడుదల చేసిన డేటా ప్రకారం, జూన్ 20న రుతుపవనాలు వచ్చినప్పటి నుండి జూన్ 27 వరకు హిమాచల్‌లో 31 మంది మరణించారు. నలుగురు తప్పిపోయారు, 66 మంది గాయపడ్డారు. ఇందులో పాము కాటు, నీటిలో మునిగిపోవడం, రోడ్డు ప్రమాదాలు, నీటిలో కొట్టుకుపోయిన వ్యక్తుల గణాంకాలు ఉన్నాయి.భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో వారం రోజుల్లో రూ.29.16 కోట్ల నష్టం వాటిల్లింది. ప్రజా పనుల శాఖ (పిడబ్ల్యుడి) అత్యధికంగా రూ.2 కోట్ల 743.40 లక్షల నష్టం వాటిల్లింది. 6 ఇళ్లు పూర్తిగా ధ్వంసమవగా, 8 దెబ్బతిన్నాయి. 7 దుకాణాలు, 8 గోశాలలు కూడా నీటిలో కొట్టుకుపోయాయి. 37 జంతువులు, ఎన్నో పక్షులు కూడా కొట్టుకు పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా 53 రోడ్లు ట్రాఫిక్ కోసం మూసివేశారు. దీంతో పాటు, 135 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 147 తాగునీటి పథకాలు నిలిచిపోవడం వల్ల వేలాది మంది ప్రజల జీవితాలు ప్రభావితమయ్యాయి. రాష్ట్రంలో గరిష్ట నష్టం కులు జిల్లాలో నమోదైంది. ఇక్కడ 23రోడ్లుమూసివేశారు. నిర్మండ్, అని సబ్ డివిజన్లలో నీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నాయి. జిల్లాలో 74 ట్రాన్స్‌ఫార్మర్లు, 118 తాగునీటి పథకాలు పనిచేయడం లేదు. మండి జిల్లాలో 16 రోడ్లు మూసివేశారు. 59 ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేయడం లేదు. కిన్నౌర్‌లో 33 తాగునీటి పథకాలు ప్రభావితమయ్యాయి. ఇక, జూలై 3 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా జూన్ 29న భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. రాబోయే 24 గంటల్లో సిమ్లా, సిర్మౌర్ జిల్లాల్లో ఆకస్మిక వరదల హెచ్చరిక జారీ చేశారు. ప్రజలు నదులు, కాలువలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా వహించాలని సూచించారు.

---

### ఆగస్టు 15 నుంచి

# మహిళ ఉచిత బస్సు

## భారమైనా అమలు: సీఎం చంద్రబాబు

**టీ మీడియా, జూన్ 28, అమరావతి బ్యూరో :**




మహిళలకు కల్పించే ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇబ్బందులు తలెత్తకుండా ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు నడపాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆర్థికంగా భారమైనా ఆగస్టు 15 నుంచే ఈ పథకం అమలు చేయాలని స్పష్టం చేశారు. ఇకపై ఆర్టీసీలో ఈవీ ఏసీ బస్సులే ప్రవేశ పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై సీఎం చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.ప్రతీ బస్సుకు జీపీఎస్: రాష్ట్రంలో బస్సుల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు కొత్త బస్సులు కొనడం, అవసరమైతే అద్దెకు తీసుకోవడం కానీ చేయాలని సీఎం సూచించారు. ఇకపై ఆర్టీసీలో ప్రవేశపెట్టేవన్నీ ఈవీ ఏసీ బస్సులే ఉండాలని, ఇప్పుడున్న బస్సులను కూడా ఈవీలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని అలానే ప్రతీ బస్సుకు జీపీఎస్ తప్పనిసరిగా అమర్చాలని అధికారులకు నిర్దేశించారు. ఆర్థిక కష్టాలను అధిగమించాలంటే ఆర్టీసీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని, ఖర్చు ఎలా తగ్గించుకోవాలి, ఇతర మార్గాల ద్వారా ఆదాయాలను ఎలా పొందాలి అనే దానిపై దృష్టి పెట్టాలన్నారు. బస్ కాంప్లెక్స్‌లో టాయిలెట్లు పరిశుభ్రంగా ఉంచడం దగ్గర నుంచి బస్సు ప్రయాణం వరకు ప్రయాణికుల్లో సంతృప్తి పెరిగేలా నిర్వహణ ఉండాలని సీఎం స్పష్టం చేశారు.బ్యాటరీ స్వాపింగ్ విధానంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ వ్యయం తగ్గే అంశాన్నీ పరిశీలించాలని సీఎం సూచించారు. డీజిల్, ఈవీ, సీఎన్జీ, బ్యాటరీ స్వైపింగ్ ఇలా బస్సుల కొనుగోలు, నిర్వహణకు ఎంత వ్యయం అవుతుందనే ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. బ్యాటరీ, బ్యాటరీ లేకుండా, సర్వీస్ స్టేషన్లను ప్రైవేట్ సంస్థలు నిర్వహించడం, బస్సులను ఆపరేట్ చేయడం ఇలా ఏ విధానంతో వ్యయం తగ్గుతుందనేది పరిశీలించాలన్నారు. ఆర్టీసీనే పవర్ జనరేట్ చేసి ఈవీ బస్సులు వినియోగించగలిగితే ఎంతమేర మెయింటెనెన్స్ కాస్ట్ తగ్గుతుందనేది అంచనా వేయాలన్నారు.

### 2,536 బస్సులు, రూ.996 కోట్లు వ్యయం

కొత్త పథకం అమలుకు అదనంగా మరో 2,536 బస్సులు అవసరమని అధికారులు తేల్చారు. దీనికి రూ.996 కోట్లు వ్యయం కానుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం జనాభా 5.25 కోట్లు ఉంటే అందులో మహిళలు 2.62 కోట్లు ఉన్నారని వీరిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సుల్లో మహిళల ప్రయాణాల సంఖ్య ప్రస్తుతం ఏడాదికి 43.06 కోట్లుగా ఉందన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేసిన తర్వాత ఆ సంఖ్య 75.51 కోట్లకు పెరగొచ్చని అధికారులు సీఎంకి వివరించారు. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రస్తుతం మహిళల ప్రయాణాల సంఖ్య 6.85 కోట్లుగా ఉందని పథకం అమలు తర్వాత 13.39 కోట్లకు పెరగొచ్చునని అంచనా వేశారు. మొత్తంగా ఉచిత బస్సు పథకంతో మహిళలు ఏడాదిలో 88.90 కోట్ల సార్లు ప్రయాణించే వీలుందని అధికారులు తెలిపారు.

### ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానం

ప్రస్తుతం ఢిల్లీ, పంజాబ్, తమిళనాడు, కర్నాటక, తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పిస్తున్నాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధానాన్ని అనుసరిస్తున్నారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టే విధానం అత్యుత్తమంగా, సంతృప్తి కలిగేలా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తం బస్సుల్లో 57 శాతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ బస్సులు ఉన్నాయన్నారు. గత ఏడాదిలో ఇవి 67.76 కోట్ల కిలో మీటర్ల దూరం ప్రయాణించాయి. రాష్ట్రంలో పెద్ద నగరాలు లేకున్నా సీఎం చంద్రబాబు లేఖ రాయడంతో కేంద్రం రాష్ట్రానికి బస్సులు కేటాయించింది. రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్లకు 750 ఈవీ బస్సులను కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్టు కింద అందిస్తోందన్నారు.

# పెరుగుతున్న కూరగాయల ధరలు

- సగటు ధర రూ.40 నుంచి రూ.60



**టీ మీడియా, జూన్ 28, హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సాధారణంగా ఈ సీజన్‌లో కూరగాయల ధరలు కాస్త మధ్యస్థంగా ఉండాలి. కానీ ధరలు అంతకంతకూ అవధులు లేకుండా పెరుగుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల సగటు ధరలు రూ.40 నుంచి రూ.60 దాకా ఉంటున్నాయి.రైతు బజార్లలోనూ వాటి నాణ్యతను బట్టి కిలో రూ.30 నుంచి రూ.50 వరకు విక్రయిస్తున్నారు. వారం, పది రోజులుగా కూరగాయల ధరలు పెరుగుతున్న మాట వాస్తవమేనని మార్కెట్లలోని వ్యాపారులు పేర్కొంటున్నారు. హెూల్‌సేల్ మార్కెట్ ధరల కంటే రైతు బజార్లలో ధరలు పది శాతం ఎక్కువగా ఉండగా, బహిరంగ మార్కెట్‌లో ఏకంగా 50 శాతం కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం.

**ఎక్కడెక్కడ ఎలా**

గత ఐదారు నెలలుగా టమాటాల ధర సగటున రూ.20 దాకా ఉండగా, తాజాగా రైతు బజార్లలోనే కిలో రూ.30, బహిరంగ మార్కెట్‌లోనైతే రూ.40 వరకు పలుకుతోంది. మార్కెట్‌కు కూరగా యాల సరకు తక్కువగా వస్తున్నందున ధరలు అమాంతం ఒక్కసారిగా పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మరోవైపు పచ్చి మిర్చి మాత్రం జనాలకు ఘాటెక్కిస్తోంది. రైతు బజార్లలోనూ రూ.40 నుంచి రూ.50 దాకా ఉండగా, బహిరంగ మార్కెట్‌లో రూ.80 నుంచి రూ.90 ధరకు అమ్ముతున్నారు. బెండకాయల కనిష్ఠ ధర రూ.45 ఉండగా, గరిష్ఠంగా రూ.60 నుంచి రూ.70గా ఉంటోంది.

**వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు**

వర్షాభావ పరిస్థితులతో కూరగాయల లభ్యత తక్కువగా ఉందని, ఈ కారణంతోనే ధరలు పెరిగినట్లు వ్యవసా య, మార్కెటింగ్ శాఖల అధికారులు విశ్లేషిస్తు న్నారు. వినియోగదారులకు అందుబాటు లో ఉండే విధంగా, ఇబ్బంది లేకుండా రైతు బజార్లలో కూరగాయలను తెచ్చేం దుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు కూరగా యల సాగుపై తీవ్ర ప్రభావం చూపాయని, ఇదే పరిస్థితి మరి కొంతకాలం కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి ఎజెండాగా ప్రభుత్వం చర్యలు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టీ మీడియా,జూన్ 28, మెదక్ జిల్లా ప్రతినిధి :**

నర్సాపూర్ మున్సిపాలిటీ శానిటేషన్, మౌలిక వసతులు, కల్పన అభివృద్ధి దిశగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం.పట్టణ ప్రజలు బాధ్యతగా మెలిగి పరిసరాల పరిశుభ్రతలో మున్సిపాలిటీ సిబ్బందితో తమ వంతు భాగస్వాములు కావాలీ పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం. మున్సిపాలిటీలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి. ప్లాస్టిక్ రహితం మున్సిపాలిటీ అనేది వైన్ షాపుల నుండి ప్రారంభం కావాలి.వైన్ షాపులు నిర్వాహకులు ప్లాస్టిక్ విచ్చలవిడిగా షాపులు ముందు పారవేసిన సందర్భంగా5000రూపాయలు ఫైన్ విధించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించిన కలెక్టర్నర్సాపూర్ మున్సిపాలిటీలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ వార్డులలో విస్తృతంగా పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నరు.ప్రజారోగ్యం,పరిసరాల పరిశుభ్రత మున్సిపాలిటీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ మున్సిపాలిటీలో వివిధ వార్డులలో సంబంధిత మున్సిపల్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. వార్డులలో సమస్యలు, ప్రజారోగ్య పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రైతు మునిసిపాలిటీ ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని వార్డులలో పర్యటిస్తూ శానిటేషన్ సిబ్బందికి, మున్సిపల్ అధికారులకు, పట్టణ ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో మున్సిపల్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా ఇంటింటికి చెత్త బండి వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి అందించాలని, వివిధషాపుల యజమానులు ,మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త వేయరాదని తప్పనిసరిగా మున్సిపల్ సిబ్బందికే అందించాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీగా నర్సాపూర్ మున్సిపాలిటీ తీర్చిదిద్దే విధంగా ప్రజలు అధికారులు భాగస్వాములై ప్లాస్టిక్ నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ అనేది వైన్ షాపులు నుండే ప్రారంభం కావాలన్నారు వార్డులలో ఉన్న సమస్యలను చేపట్టవలసిన కార్యచరణ పై ప్రతిపాదన సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తద్వారా నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల కోసం రైతుల పూజలు

- గోదావరి జలాలతో దేవాలయాలకు వెళ్లి అభిషేకాలు

**టీ మీడియా,జూన్ 28, మెట్‌పల్లి :**

వర్షాకాలం ప్రారంభమై నెల పూర్తికావొస్తున్నా అనుకున్నంత మేర వానలు పడడంలేదు. విత్తనాలు వేసిన రైతులు ఆకాశవైపు చూడటమే తప్పా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది. రోజూ పొలానికి పోయి 'వరుణ దేవుడా కరుణించు' అనిఅడగడంకంటేఏమీచేయలేకపోతున్నారు. దీంతో ఓ గ్రామానికి చెందిన ప్రజలు వర్షాలు కురవాలని స్థానికంగా ఉన్న 70 ఆలయాలకు బారులుదీరారు. ప్రత్యేక పూజలు, జలాభిషేకం జరిపించారు. దేవుళ్లు కరుణించి వర్షాలు కురిపించాలని కోరుకున్నారు.జగిత్యాల జిల్లా మెట్?పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో రైతులు విత్తనాలు విత్తి వానల కోసం ఎదురు చూస్తున్నారు. వచ్చిన కాస్త మొలకలు కూడా ఎండిపోతున్నాయని ఆవేదన చెందారు. దీంతో వానలు పడాలని దేవుళ్లను వేడుకున్నారు. వర్షాలు లేక పంటలు ఎండుతున్నాయని ఆవేదనతో గోదావరి జలాలను తీసుకువచ్చి డప్పు చప్పుళ్ల మధ్య దైవ నామస్మరణతో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి గంగా జలంతో అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న సుమారు 70పైగా దేవాలయాల్లోకి వెళ్లి అభిషేకాలు చేశారు.అభిషేకం మంగళహారతులతో : ఇంటింటా ఒకరు బిందెలో నీళ్లు తీసుకుని మంగళహారతులతో మేళ తాళాల మధ్య గంగా జలాలను ఊరేగించి గ్రామంలో ఉన్న ఆలయాల్లో అన్నింటికి అభిషేకాలు జరిపారు. వర్షాలు కురిపించాలని వరుణ దేవుడిని వేడుకున్నారు. భజనలు, పారాయణాలతో దైవ నామస్మరణ మారు మోగింది. ప్రతి ఏటా ఇలా చేయడంతోనే వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తూ పంటలు ఎండిపోకుండా చేస్తున్నాడన్న నమ్మకంతో ఈ విధంగా జలాభిషేకం చేస్తున్నామని రైతులు తెలిపారు.

# అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

- మంత్రి డి.శ్రీధర్ బాబు



**టీ మీడియా జూన్28,మంథని:**

మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డు లో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగుతుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు.మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హక్కులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మందిని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ల్యాండ్ క్లీనింగ్ పనులు ప్రారంభం

- బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా సమీపంలోని మెడికల్ కళాశాల దగ్గర నిర్మిస్తున్న నూతన న్యాయస్థానం కోర్టు భవనానికి నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్న సందర్భంగా శనివారం ల్యాండ్ క్లీనింగ్ పనులకు పూజలు నిర్వహించి బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. కిరణ్ కుమార్ తో పాటు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పనులు ప్రారంభించారు. గత నెలలో నూతన కోర్టు భవనానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి కావడంతో భవన నిర్మాణం పనులకు లైన్ క్లియర్ అయిందని అందువల్లనే ల్యాండ్ క్లీనింగ్ పనులు ప్రారంభించడం జరుగు తుందని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్ తెలిపారు.

మెడికల్ కళాశాల సమీపంలో దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఈ న్యాయస్థానం కోర్టు భవనాన్ని నిర్మిస్తున్నారని ఇందుకు సంబంధించిన ల్యాండ్ క్లీనింగ్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి కిరణ్ కుమార్ తో పాటు తిరుపతి గౌడ్,చంద్ర భరత్ కుమార్, రఘువంశి, పురుషోత్తం, రాజు, శ్రీనివాస్ గౌడ్,బాబా,నరేందర్, భరత్ కుమార్, కిషోర్ కుమార్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# పి వి నరసింహ రావు జయంతి

**టీ మీడియా జూన్ 28మంథని:**



మాజీ ప్రధాని పీ.వీ నరసింహా రావు జయంతి సందర్భంగా ఆ మహానీయునీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష గారు, మండల కాంగ్రెస్ నాయకులు, టౌన్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాపతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం

- ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ



**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**

ఇటీవల కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నటువంటి మాదిగల ముద్దుబిడ్డ ఎస్సీ/ ఎస్టీ అనగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగను శినివారం హైదరాబాదులో ఎం.ఈ.ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ సారధ్యంలో మందకృష్ణ మాదిగను ఆయన నివాసంలో కలిసి వనపర్తి జిల్లా కమిటీ అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి శివిన్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానము, అభినందనలు తెలియ జేయడం జరిగింది.మందకృష్ణ మాదిగ కి అభినందనలు తెలియజేసిన వారిలో జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.ఎం.కృష్ణయ్య ,గొర్ల బలరాం, గంధం గట్టయ్య, తగవుల వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు, ఎం ఈ ఎఫ్ వనపర్తి జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గంధం భగవంతు, గంధం శేఖర్ తదితరులు. పాల్గొన్నారు.ఈ సందర్భంగాజాతీయోఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మాట్లాడుతూ మానవతవాది, దళితుల ఆశాజ్యోతి, బలహీన వర్గాల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వము పద్మశ్రీ అవార్డును ప్రకటించి, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులు మీదుగా అందించడం యావత్ భారతదేశంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాలను గౌరవించినట్లైందని కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

# రోడ్లపై పారుతున్న ఇంకుడు గుంతల నీరు

**టీ మీడియా జూన్ 28:ఎండపల్లి :**



మండల కేంద్రంలొ డ్రైనేజి సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు. గతంలో వున్న డ్రైనేజ్ లను పూడ్చివేసి ఇంటింటికి ఇంకుడు గుంతలను నిర్మించారుఅని ఇప్పుడు ఆ ఇంకుడు గుంతలే పెద్ద సమస్యలుగా మారాయిఅని ఇంకుడు గుంతల నీరు రోడ్ల పైన వెళ్లడం వలన నీటి దూర్వసన రావడం వాహనదారులకు బాటసారులకు ఇబ్బంది కరంగా ఉందని అలాగే వర్షాకాలంలో వచ్చే వర్షం నీరు పలు వార్డులల్లో రోడ్లపై నిల్వడం వల్ల పలు సమస్యలు ఏర్పడుతున్నాయని నిల్వవున్నా నీరును డ్రైనేజీ ల ధ్వార ఉరి చివరికి వెళ్లే విధంగా డ్రైనేజి లను నిర్మించి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ కు ఫిర్యాదు చేయగా తహసిల్దార్ వెంటనే స్పందించి ఇంకుడు గుంతలను డ్రైనేజీ లను పర్యవేక్షించి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సమస్యలను తొందరలోనే పరిష్కరిస్తామని తహసిల్దార్ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలొ గ్రామ కార్యదర్శి ప్రభాకర్,సబ్బ రవీందర్,కారోబర్ ప్రమోద్,అశోక్,సీత మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మొబైల్ రికవరీ చేయ్యడంలో సిబ్బంది కృషి

- అభినందించిన జిల్లా ఎస్పీశ్రీనివాస రావు



**టీ మీడియా, జూన్ 28, మెదక్ జిల్లా ప్రతినిధి :**

మెదక్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో గత 10 రోజుల నుండి వివిధ రూపాల్లో పోగొట్టుకున్న 127 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు చేతుల మీదుగా సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు భాదితులకు అందజేయడం జరిగింది. అధనపు ఎస్పీ.ఎస్ మహేందర్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధాన్ గౌడ్ కలిసి బాధితులకు మొబైల్స్ అందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ.ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది,దీనినికమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డి ఓ టి డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు వివరించారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు దొంగిలించిన ఫోన్ లను మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారని అన్నారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఈ మొబైల్స్ రికవరీ చేయడం కోసం పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసినారు, ఒక్కో ఫోన్ రికవరీ కోసం చాలా కృషి చేశారు, ప్రజల కోసం పోలీసు ఎప్పుడు అందుబాటులో అంటారు, సమస్యలు వస్తె పోలీసు సేవలు వినియోగించుకోవాలి, పోలీసులు ప్రజల కోసం చేస్తున్నారన్న భావన ప్రతి ఒక్కరిలో ఉండాలి అన్నారు. జిల్లాలో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్లను రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ పోగానే బ్యాంకింగ్ కు సంభందించి అన్ని బ్లాక్ చేసుకోవాలని సూచించారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

**టీ మీడియా, జూన్ 28, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనకి చేసినారు, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, రాకుండా ప్రతి మంగళ వారం శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమంనిర్వహించాలనీ వైద్య సిబ్బందికి చెప్పినారు. అలాగే ఆసుపత్రిలో నిర్మాణములో ఉన్న కొత్తగా బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ చెప్పినారు. రంగాపురం గ్రామంలో కొత్తగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రము పరిశీలించినారు.ఇట్టి కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్ నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఫార్మసిస్ట్ కుమారి, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, చరిత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఉద్యోగులు

**టీ మీడియా, జూన్ 28,సుల్తానాబాద్ :**



ఇంటి నంబర్ కోసం రూ.10వేలు డిమాండ్ చేసి రూ.ఐదువేల లంచం డిమాండ్ చేసి బాధితుడిని నుండి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఇద్దరు మున్సిపల్ అధికారులను పట్టుకున్నారు. ఈ సంఘటన శనివారం సుల్తానాబాద్ లో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కథనం ప్రకారం.. కాగా బాధితుడిని సంవత్సరం పాటు ఆర్ఐ వినోద్, బిల్ కలెక్టర్ నాంపల్లి విజయ్‌కుమార్ రూ.10వేల డబ్బులు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ చివరకు రూ.5వేలకు ఒప్పందం కుదుర్చుకుని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు రైడ్ చేసి ఆర్ఐ వినోద్, బిల్ కలెక్టర్ నాంపల్లి విజయ్‌కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ కార్యక్రంలో ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్, సీఐలు కృష్ణ కుమార్, తిరుపతి, పూర్ణచందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్

- జిల్లా కోశాధికారిగా నాగరాజు



**టీ మీడియా,జూన్ 28,కొల్లాపూర్ :**

నాగర్ కర్నూల్ జిల్లా కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి పదవికి జరిగిన ఎన్నికల్లో కొల్లాపూర్ పట్టణానికి చెందిన వేములవాడ నాగరాజు భారీ మెజార్టీతో గెలుపొందారు. జిల్లా కెమిస్ట్ భవనంలో నిర్వహించిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా ఆకుతోట సాయిబాబు నాగర్ కర్నూల్, జనరల్ సెక్రటరీగా వీరబొమ్మ సురేశ్ కల్వకుర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. ఫార్మసిస్టుల పాత్ర వైద్య విభాగంలో చాలా గొప్పదన్నారు. డాక్టర్లు సూచించిన ప్రకారమే మెడికల్ షాపులలో మందులు ఇవ్వాలన్నారు. అలాగే ప్రభుత్వం కూడా మెడికల్ షాపుల యాజమాన్యాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు వెంకటేశ్వర్లు, రమేశ్, స్థానిక ఎన్నికల అధికారులుగా సత్యం శ్రీనివాసులు, రామకృష్ణ వ్యవహరించారు.

